# "ఆనాటి మిత్రుడు నేడు బావ"

రచన: పి. వి. రత్నం

"నిడదవోలు స్టేషన్‌లో తప్పక కలుసుకో" యని మిత్రుడు సుబ్బారావు యిచ్చిన టెలిగ్రాం సకాలంలోనే అందినా నేను అతన్ని కలుసుకో లేకపోయానంటే కారణం అనాడు కూడ వదినె అన్నయ్యా, మా చెల్లెలు, మాఅమ్మ అంతా విజయవాడ వివాహా కి బయలుదేరారు. స్టేషనుకువచ్చి జాగ్రత్తగాఎక్కించి వారిని పంపివేశా పెళ్ళికి. అయినా లోపలఏదో బెంగగానూ, బాధగానూ వున్నమాట నిజం. మిత్రుడు సుబ్బారావు ఏమనుకుంటాడో. మళ్లా కలుసుకోవడం పడుతుందా? యను యాలోచనలతో ప్రొద్దు పోయింది

రెండురోజులకు వుత్తరం వచ్చింది మిత్రుడు సుబ్బారావు మద్రాసునుంచి వ్రాశాడు. అవును అదృష్టవంతుడు, స్వేచ్ఛాజీవి కాబట్టి ఎన్ని షికారులైనా కొట్టగలడు. ఎన్నెన్ని వింత చూడగలడు. ఆ అదృష్టం అందరికీ కలగవద్దూ? సెంట్రల్‌స్టేషన్ వచ్చిందనికూడా తెలియనేలేదట! అతని బుర్ర ఆలోచనలతో నిండిపోయిందట. నిడదవోలునుంచి బెజవాడవరకు ఎంతో ఉల్లాసంగా ఉందట ఏదో ఆనందం పొందగల్గాడట. అక్కడనుంచి అతని హృదయం ఎందుకో విచారపడసాగిందట. కబుర్లకేం? మద్రాసు బీచీ హైకోర్టు, మ్యూజియం, అసెంబ్లీ, సినిమాలు, పార్కులు, త్యాగరాయనగర్, స్టూడియో, గవర్నరుప్యాలస్ ఎన్నిలేవు? ఎన్ని చూడవచ్చో.

'క్షమించాలి మిత్రమా అనాడు స్టేషనుకు రాలేకపోయానురా అప్పుడు వాళ్లంతా విజయవాడలో వివాహం వుంటే సాగనంపవలసివచ్చింది. చాలరోజులకు కలుసుకున్నాంరా ఏమిటి విశేషాలు అప్పుడే అయిపోయాయిరా సెలవులు ఏమోరా నీకున్నంత సంతోషం నేను పొంది వుండ ననుకొంటా మర్చిపోయా అడగటం సెలవులలో అయిన కోర్సుఅంతా చదివేశావా? భయమేస్తోందిరా మనకు క్లాసు వస్తుందంటావా? అబ్బ అస్తమానం వ్రాస్తూ కూర్చుంటావ్ ఏమిటిరా? . నీవలుకే బంగారమైపోయిందిరా? ముత్యాలురాల్తే మేము ఏరుకుంటామని కాబోలు వస్తావా? రావా? షికారుకు పోదాంరా" యని నేను ముద్దుగా అడిగితే మిత్రుడు "ఊ సరే నడు"మని టాయిలెట్ అయి టిప్‌టాప్‌గా సూటేసుకొని బయలుదేరాడు.

"ఒరే నీతో చెప్పడం మర్చిపోయారా... కొద్ది రోజులలో నావివాహం జరగవచ్చు.." యన్నాడు చిరునవ్వు నవ్వుతూ. ఎగిరి ఒక్క గంతువేశా. "నిజమ్ నిజమ్ ... ఏమిత్రోయ్ ఎక్కడకొట్టావ్ ఛాన్స్ .. అయినా అప్పుడే తలపెట్టావేమిట్రా? ఈ ఈయరు అయిపోనివ్వరాదూ? ఇంత త్వరగా నిర్ణయించివేశావ్ ఏమిటిరా? అయితే కట్నం ఏమిటి' అమ్మాయి అందచందాలు.. వివరాలు చెప్పరా? త్వరగా .." యని ఆత్రుతగా అడిగా.

మద్రాసు సర్దాగాబయలుదేరా, నిడదవోలులో నీకోసం ప్లాట్‌ఫారమ్ అంతా గాలించా. ఒక స్టాల్ దగ్గరా రిఫ్రెష్‌మెంట్‌లో, వెయిటింగ్ రూములో .. ఆక్కడ ఎక్కడా కన్పించలేదు అయినా (నవ్వుతూ) ఒక నవయౌవ్వన సౌందర్యవతి . ఉంగరాల జుట్టు, ఎర్రటిపువ్వులు లేతబుగ్గలు లోలకులు... మెడలో నెక్‌లెస్ నల్లటి కళ్లు ... గులాబిరంగు చీర ... సిల్కు జాకెట్టు . చేతికి రిష్టువాచి .... ఒక రతీదేవిలా ఆమె సాక్షాత్కరించేసరికి నావళ్లు జలదరించింది. నా హృదయం ఎందుకో ఆరాటపడసాగింది నా బుర్రలో ఆలోచనలు బయలుదేరాయ్ ఆలా ఆమె సౌందర్యాన్ని తనివితీరా చూశా చిన్న మందహాసంచేశా చలనంలేకుండా ఆమె కూర్చునివుంది నేను అక్కడనుంచి కదలలేదు ఈ శనిగ్రహం ఎక్కడ దాపురించిందరాబాబూ

యని కాబోలు ఆమె ఒక తెలుగుపత్రిక తీసి పేజీలు తిరగవేయ ప్రారంభించింది. . ఇంతలో బెల్ మ్రోగింది నేనూ బండి ఎక్కా... ప్రతీ స్టేషనులోనూ సిగరెట్టు ముట్టించి సరిగా ఆమె వున్న సెకండుక్లాసు పెట్టెదగ్గరకు పోయి పోజుయివ్వడం ప్రారంభించా రాత్రిసమయం కొందరు నిద్రపోతున్నారు పైన కొందరు చదువుకుంటున్నారు తిర్గి నవ్వా ఆమె మందహాసంచేసింది నా హృదయం ఆనంద తరంగ దోలికలలో తేలిపోయింది ఎంతో ఉల్లాసం కల్గింది బండి కదలినవెంటనే తిర్గి పెట్టెలోనికి వెళ్ళిపోయేవాణ్ణి. . ఏలూరు దాటింది "మీ చిరునామా" ధైర్యంగా ఏమైతే అయిందని అడిగివేశా .. "ఎందుకు?" యని యామె కోమలంగా ప్రశ్నించింది . నేను ఏమని సమాధానం చెప్పాలో అర్థంకాలేదు .. "సర్దాకి" యన్నా ''సరదా" ఎంతవరకు?" తిరిగి గట్టిప్రశ్న ప్రశ్నించింది.... "సాగినంతవరకు" యన్నా. ఆమె కిలకిలా నవ్వింది .. ఆ నవ్వులో ఒక విశిష్టత ప్రత్యేకత వుంది సుమా ఆమె సంకోచించింది అటూ ఇటూచూచి గబాలున చిరునామా వ్రాసి యిచ్చింది . ఆమె దస్తూరి ఎంత బంగుదనుకున్నావ్, విజయవాడలో దిగిపోయారు రా నాకు మతిపోయిందనుకో నేనుకూడా దిగిపోదామనుకున్నా... అయినా అంత తొందరెందుకు? అని సముదాయించా. "మర్చిపోయా ఆమెకు ఊరుఉంటే... ఏ ఊరుపేరు" కదూ ఆమె ఊరుకూడా యని నవ్వి ఊరుకున్నాడు నా బుర్ర వేడెక్కింది పోదాంరా నాకు ఏమీ సంతోషంగాలేదు నేడు" యని లాడ్జికి చేరుకున్నాం

కొన్నిరోజులు గడిచాయ్ జేబురుమాలు మంచిది వాడిదగ్గరుంటుందని పెట్టె తెరిచా ఆ ట్రంకులో "జయంతి" "నాసోదరి" ఫోటో కన్పించింది. నాలో చెప్పరానంత క్రోధం, ఉద్రేకం కల్గాయ్ అందుకేనా వీడు రాత్రుళ్ళు నిద్రలో "జయంతి... జయంతి" యని కలవరిస్తున్నాడు గబగబా వెళ్ళి ఒక్క లెంపకాయకొట్టాలనిపించింది. మోసం, ద్రోహం తిన్న యింటికే వాసాలు లెక్కపెట్టడమా ? మిత్రుడట! శత్రుదట! నీచుడు, ద్రోహి అయినా బంగారం మంచిదైతే కంసాలిని యనవలసిన పనేమిటి?

"జయంతీ యింత గాఢహాస్యంగా నడిపించావు. సెలవుల్లో వీడి కార్యక్రమం ఇదనుమాట అయినా ముందు ఉత్తరాలు చూడాలిగా..." యని రహస్యంగ పుస్తగాలు అన్నీ తిర్గవేశా....సుబ్బారావు గార్కి మీరు వాలేరునుంచి కాకినాడ వెళ్తున్నారా? కాకినాడలోనా మీ చదువు నిజమేనా? ఆశ్చర్యం అయితే సరే లెంపీ మీ 'జయంతి ఎందుకు చెలియ ఇలా సింగారు వడుతూ వ్రాసింది ఈ లేఖలో నేనుకూడా ఇక్కడ చదువుతున్నానని కాబోలు! పాపి కులానికి, వంశానికి ఇంత స్వేచ్ఛగా తిరిగితే ఎంత అప్రతిష్ఠ! ఎంత అగౌరవం? ఓపికతో అన్నీ వెదికా. ఇంకొక లేఖ దొరికింది "మీ హృదయ సామ్రాజ్యంలో నన్ను పట్టమహిషిగా చేస్తారా? మీది విశాలహృదయం అమూల్య లక్షణాలు . జీవితమనుగడను సార్థకం చేసుకొంటారా?" యని వుంది ఇంతలో తలుపుగ్రుద్దినట్లయింది. అన్నీ సర్దివేసి ఏమీ ఎరగనట్టు తలుపుతీశా మిత్రుడు నవ్వుతూ "ఇదుగోరా నీకో ఉత్తరం వచ్చింది మామగారు చూడ్డానికి వస్తారట రేపు " యన్నాడు పొంగిపోతూ ...

నాన్నగారుకూడా దీనికి సమ్మతించారని నాకెంతో దుఃఖంకల్గింది. ఇంతచురుకుగా పనులు ఎలా పక్వానికి వచ్చాయాయని ఆశ్చర్యపోయా, మరునాడు నాన్నగారు లీగల్ లాడ్జికి వచ్చినప్పుడు కాని మిత్రుడు సుబ్బారావుకు తెలియనేలేదు నేను జయంతి సోదరుడినని "ఏమిరా నీవుకూడా ఇక్కడే వున్నావ్? యన్నారు, అవును నాన్నారు ఇదే నా లాడ్జికూడా యన్నా, "అయితే సుబ్బారావుగారూ నీవూ రూమ్ మేట్స్ అన్నమాట" యన్నారు. ఇదంతా విని వెలవెలబోయాడు సుబ్బారావు కట్నంలేదు. రేపు 21వ తేదీన వివాహం జరపటానికి నిశ్చయించుకున్నారు "మూర్తీ మౌనంలో మునిగిపోయావా? ఇంత వరకు నీవు ఎందుకుచెప్పలేదు? యన్నాడు "నీవు నాకు తెలియనిస్తేగా ఏదో పూర్వజన్మ సుకృతం చేశావ్ కాబట్టి జయంతి నీకు దక్కింది .. నీలాటి హేమాహేమీలు ఆమెను చేపట్టడానికి కాళ్లరిగేటట్టు తిరిగేరు ఒక పుష్పం నీ ఒడిలో పడింది ఆనందించు . ఇకనుంచి నా మిత్రుడువు కాదు బావవు" యన్నా .. 'మహాసంతోషం'' యని గట్టిగా నన్ను కౌగలించుకున్నాడు.